





తెలుగు జాతీయ దినపత్రిక

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి - 04 సంచిక - 315 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 24 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-


# నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు

- ఇమామ్‌లకు 10 వేలు, మౌజన్‌లకు 5 వేల గౌరవ వేతనం
- మైనార్టీ సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అక్షర విజేత, అమరావతి,**
నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఇమామ్‌లకు, మౌజన్‌లకు రూ. 10 వేలు, రూ. 5 వేలు గౌరవ వేతనం ఇవ్వడానికి సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మైనారిటీలకు లబ్ది జరిగేలా వక్ఫ్ భూముల అభివృద్ధికి సూచనలు చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మైనారిటీ సంక్షేమ పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్ పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద మంజూరైన రూ. 447 కోట్ల కు సంబంధించి పెండింగులో ఉన్న పనులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరై కొంత మేర నిర్మాణాలు జరిగిన షాదీఖానాలు, ఇతర నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. ప్రారంభంకాని పనులను రద్దు చేసి పునః సమీక్ష చేయనున్నామని సీఎం తెలిపారు. వక్ఫ్ బోర్డు భూముల సర్వే రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## బదిలీలపై పవన్ కళ్యాణ్ సమీక్ష




**అక్షర విజేత, అమరావతి,**
ఏపీలో చేపట్టిన బదిలీలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు. డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్స్, జిల్లా పంచాయతీ అధికారులు, జడ్పీ సీఈఓ, డీఎల్‌డీఓ బదిలీల ప్రక్రియలో నిబంధనలను అనుసరించాలని అన్నారు. మాతృ శాఖలో ఉన్న అధికారులకే పోస్టింగ్స్ ఇవ్వడం చెప్పుకోదగిన పరిణామమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. బదిలీలకు ఉద్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలు పాటించడం వల్ల అప్రాధాన్యమైన స్థానాల్లో ఉన్నవారికి తగిన పోస్టింగ్స్ ఇవ్వడం సాధ్యమవుతుందని తెలిపారు. అందుకు అనుగుణంగా ఉన్నతాధికారులు పారదర్శకంగా కసరత్తు చేశారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు.

## పవన్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం

- తెనాలి మహాయాగంలో పాల్గొన్న నాదెండ్ల





2

## కల్తీ నెయ్యితో గాయపడ్డ హిందువుల మనోభావాలు

- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**నెల్లూరు,అక్షర విజేత,**
తిరుమల లడ్డు కల్తీ నెయ్యి విషయంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బ తిన్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులోని మున్సిపాలిటీ పరిధిలోని పేరారెడ్డిపల్లిలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తిరుమల లడ్డూ వివాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం 2022 లో టెండర్లు మార్చారని, మూడు సంవత్సరాల అనుభవం ఉండాల్సిన కంపెనీలకు ఒక సంవత్సరానికి తగ్గించారని మంత్రి తెలిపారు. ల్యాబ్ రిపోర్ట్ ప్రక్రియను కూడా అప్పట్లో తీసేశారని వ్యాఖ్యానించారు. నిబంధనలను పట్టించుకోకుండా టెండర్లను పిలిచారన్నారు. అధికారం కోసం.. బాబాయి దోపిడి కోసం హిందువుల మనోభావాలను దెబ్బ తీసి.. ఏమీ ఎరగనట్టు ప్రధాన మంత్రికి జగన్ ఒక ఉత్తరం రాశాడని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. తాను వేసిన టీటీడీ బోర్డులో బీజేపీ సభ్యులు కూడా ఉన్నారని పరోక్షంగా బ్లాక్ మెయిల్ చేస్తున్నాడన్నారు. చంద్రబాబు అధికారాన్ని ప్రశ్నించే హక్కు జగన్‌కు ఎవరు ఇచ్చారని మంత్రి ప్రశ్నించారు.

## నటి కాదంబరి జెత్వాని కేసు

- కోర్టుకు విద్యాసాగర్ రిమాండ్ రిపోర్టు
- ముగ్గురు సీనియర్ పోలీసు అధికారుల పేర్లు



విజయవాడ,సెప్టెంబర్23(ఆర్‌ఎన్‌ఎ):
ముంబయి నటి కాదంబరి జెత్వాని కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న కుక్కల విద్యాసాగర్ రిమాండ్ రిపోర్టును పోలీసులు కోర్టుకు సమర్పించారు. నిందితులుగా పలువురు ఐపీఎస్ అధికారుల పేర్లను అందులో చేర్చారు. ఏ2గా పీఎస్‌ఆర్ ఆంజనేయులు, ఏ3గా కాంతిరాణా, ఏ4గా వెస్ట్‌జోన్ మాజీ ఏసీపీ హనుమంతరావు, ఏ5గా ఇబ్రహీంపట్నం మాజీ సీఐ సత్యనారాయణ, ఏ6గా విశాల్‌గున్నీ పేర్లు చేర్చారు. ఈ కేసులో ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ఐదుగురిని సస్పెండ్ చేసింది. విద్యాసాగర్‌తో కాంతిరాణా, ఆంజనేయులు, విశాల్‌గున్నీ కుమ్మక్కైనట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు వెల్లడించారు. కాదంబరి జెత్వానిని అక్రమంగా అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. జెత్వానిని చేయాలని ఈఏడాది జనవరి 30న కాంతిరాణా తాతా, విశాల్ గున్నీలను పీఎస్‌ఆర్ ఆంజనేయులు ఆదేశించారు. ఫిబ్రవరి 1న ముంబయి వెళ్లే పోలీసు బృందానికి అప్పటి సీపీగా ఉన్న కాంతి రాణా విమాన టిక్కెట్లను బుక్ చేశారు. అయితే హీరోయిన్‌పై ఫిబ్రవరి 2న కేసు నమోదు చేశారు. కేసు నమోదు కంటే ముందే టిక్కెట్లు కొనుగోలు చేసిన తీరును పరిశీలిస్తే ముందస్తు ప్రణాళిక ప్రకారమే నటిపై కేసు నమోదు చేసినట్లు స్పష్టమవుతుందని రిమాండ్ నివేదికలో తేల్చారు. అనంతరం ముంబయి వెళ్లి ఫిబ్రవరి 3న నటితో పాటు ఆమె తల్లిదండ్రులను సైతం అరెస్ట్ చేసి విజయవాడకు తరలించారన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## ఎన్డీఏ కూటమి పరిపాలన స్వర్ణ యుగం

## మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు

### - చాగల్లులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వంద రోజుల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాజీ ఏఎంసీ మాజీ చైర్మన్ ఆళ్లహరిబాబు చాగల్లు పట్టణ తెలుగుదేశం ప్రెసిడెంట్ దొంగ రామకృష్ణ అనిశెట్టి ప్రసాద్ కోటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడ్జి మెంట్ పై సి బి సి ఐ డి విచారణ చేపట్టాలి

### - తెల్లం రామకృష్ణ డిమాండ్.



**అక్షర విజేత / బుట్టాయిగూడెం .**

బుట్టాయిగూడెం మండలం కె ఆర్ పురం ఐటిడిఏ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(గి. సం) శ్రీను కుమార్ ఇచ్చిన జడ్జిమెంట్ల పై సిపిఎం పార్టీ బుట్టాయిగూడెం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ డిప్యూటీ కలెక్టర్ (గి.సం)గిరిజనులకు సంబంధించిన ఎల్ టి ఆర్ కేసులను ఎటువంటి విచారణ లేకుండా గిరిజనేతరులకు అనుగుణంగా తీర్పు ఇవ్వడాన్ని రామకృష్ణ తీవ్రంగా ఖండించారు . శ్రీను కుమార్ ఎస్ డి సి గా నియమితులైనప్పటి నుండి వారు ఇచ్చిన జడ్జిమెంట్లపై సి బి సి ఐ డి ద్వారా విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రికార్డు అసిస్టెంట్ గా ఉన్న భీమరాజు , ఎస్ డి సి శ్రీను కుమార్ గిరిజనేతరుల నుండి పెద్ద ఎత్తున డబ్బులు తీసుకోవడమే కాకుండా ఏకపక్షంగా ఎల్ టి ఆర్ జడ్జిమెంట్లను ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ మరియు గిరిజన సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. మర్లగూడెం గ్రామంలో ఎల్ టి ఆర్ భూ సమస్యలపై ఎటువంటి విచారణ లేకుండా మండల తహసిల్దార్ రిపోర్టు ఇవ్వడాన్ని రామకృష్ణ తీవ్రంగా తప్పుపట్టారు. గ్రామంలో గత 30 సంవత్సరాల నుండి గిరిజనులు సాగు చేస్తున్న ఎల్ టి ఆర్ భూముల్లో టైటిల్ వెరిఫికేషన్ చేయాలని మరియు భూములపై ఇచ్చిన తప్పుడు ప్రొడక్షన్ ఆర్డర్ ను రద్దుచేయాలని ఐటీడీఏ ఇన్చార్జి పిఓ , జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఆర్డీవో కు ఫిర్యాదు చేయడం జరిగిందని , దీనిపై విచారణ చేయాల్సిన మండల తహసిల్దార్ ఆదేశించినప్పటికీ సంబంధిత ఫిర్యాదుదారుడు కి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఏకపక్షంగా రిపోర్టు తయారుచేసి పంపించడమే కాకుండా గిరిజనేతరులకు అన్ని హక్కులు ఉన్నాయని ఇవ్వడం సరైనది కాదని, దీనిపై ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని రికార్డ్ ,(టైటిల్ వెరిఫికేషన్) చేయాలని అధికారులను కోరారు. నోటీసులు ఇవ్వకుండా రిపోర్టు తయారుచేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పోలోజు. నాగేశ్వరరావు , కారం. భాస్కర్, పొడియం. రాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుపై

## చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతి...

**అక్షరవిజేత,భీమవరం**



ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అనుచిత ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నయీం అస్మికి సోమవారం ఎస్పీ కార్యాలయంలో దళిత నాయకులు వినతి పత్రాన్ని అందించారు. దళిత నాయకులు కేసి రాజు, నెలపాటి భాస్కర రావు, పాలపర్తి జోనా, కటికితల రెజినాల్డ్, శ్రీధర్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని ఒక రాజకీయ పార్టీ కోసం ఒక మతం కులం కోసం కావాలని దురుద్దేశంతో ప్రవర్తించారని, ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుపై దేశద్రోహం చట్టం కూడా మోపి ఎస్సీ ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాల్లో అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా గుర్తించి విగ్రహాలను నిర్మించి గౌరవిస్తున్నారని, ఈ విధంగా అటువంటి మేధావిని అవమాన పరచడం దారుణమని, ఈ సంఘటన దళితుల హృదయాలను గాయపరిచాయని, ఈ సంఘటనను ఎస్సీ ఎస్టీ ఏట్రాసిటీ కేసు కింద నమోదు చేయాలని వారు కోరారు. ఎమ్మెల్యే చేసిన దానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# పవన్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం

**తెనాలి, అక్షర విజేత,**



తిరుమల లడ్డు కల్తీ ఘటనను నిరసిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా తెనాలి వైకుంఠపురం దేవస్థానంలో తలపెట్టిన మహాయాగంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. గత పాలకులకు తిరుపతి దేవస్థానం టికెట్లు అమ్ముకునే శ్రద్ధ, లడ్డు తయారీపై లేదని విమర్శించారు. ప్రధాన దేవాలయాల్లో సంప్రోక్షణ యాగాలు చేయ్యాలని దేవాదాయ శాఖ ఆదేశాలతో తెనాలి వైకుంఠపురంలో మహా యాగం నిర్వహించామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తలపెట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా మహా యాగం చేపట్టామన్నారు. వందల ఏళ్ళ నుంచి స్వామివారికి లడ్డు రూపంలో అందించే మహా ప్రసాదం కోట్లాది భక్తులు భక్తి భావంతో హృదయానికి అద్దుకొని స్వీకరిస్తారని అన్నారు. మన పూర్వీకులు లడ్డు ద్వారా మన సంస్కృతి ధర్మంతో అందించటం జరిగిందన్నారు. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందన్నారు. తిరుమల దేవస్థానం విషయంలో కేవలం అహంకారంతో చేసిన పనులను, పాలకులు స్వార్థాల కోసం ఆలయాలను ఉపయోగించుకుంటున్నారని అన్నారు.

# జిల్లా అభివృద్ధికి కృషి

- ప్రభుత్వం వచ్చాక వంద రోజులలో సుపరిపాలన అందించేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్
- రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తాం

రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**అక్షర విజేత డి హిరేహాల్**



జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం వచ్చాక వంద రోజులలో సుపరిపాలన అందించేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం డి.హీరేహాల్ మండలంలోని గొడిసలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం, ప్రజావేదిక గ్రామసభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతోపాటు అధికారులు క్షేత్రస్థాయి పరిధిలో పర్యటన చేయాలని, వారికి ఒక రోల్ మోడల్ గా నిలుస్తూ తాను మారుమూల మండలాలలో క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నామన్నారు. వంద రోజులలో ప్రభుత్వం వచ్చాక ముఖ్యంగా సుపరిపాలన అందిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని, మండల స్థాయి సమస్యలు మండల స్థాయిలో పరిష్కారం కావాలని చర్యలు తీసుకుంటున్నామని, గ్రామంలో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని, మండల స్థాయిలో ముఖ్యమైన 100 సేవలు పరిష్కరించేందుకు మండల స్థాయిలో సేవల వివరాలను పెట్టడం జరుగుతోందన్నారు. జిల్లా అభివృద్ధి కృషి చేస్తాం.. జిల్లాలో మంచి పరిపాలన ఉండాలని, అధికారులు ఎలా పనిచేయలో సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, సమస్యలు పరిష్కరిస్తామని, గ్రామంలో ఎస్.సి కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఐదేళ్లు అరాచక ప్రభుత్వం చూశామని, ప్రస్తుతం ప్రజాప్రభుత్వం కొలువుదీరిందన్నారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. గ్రామంలో, మండలంలో ప్రజా సౌకర్యాలు మెరుగు పరచడంతో పాటు కావాల్సిన వసతులులు కల్పిస్తామన్నారు. ప్రజలందరి కలలను నెరవేర్చడానికి, వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వందరోజుల్లో అనేక కార్యక్రమాలును సీఎం చంద్రబాబునాయుడు అమలు చేశారన్నారు. రాష్ట్రం అప్పు లెక్క తేలని రాష్ట్రంగా ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో కూడా ఇచ్చిన మాట మేరకు సీఎం చంద్రబాబు వచ్చిన తొలి నెలలోనే 7 వేల పెన్షన్ ఇచ్చారని, డిఎస్సి ఫైల్ పై సంతకం చేశారని, స్కిల్ సెన్సెస్ పేరుతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకోసం వివరాలు సేకరిస్తోందని, రాబోయే రోజుల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకు వెళతామన్నారు. రైతులకు మేలు చేకూరుస్తూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేస్తూ సంతకం చేశారన్నారు. విజయవాడ వరదల సమయంలో వరద బాధితులకు భరోసా, నమ్మకం సీఎం చంద్రబాబు నింపారన్నారు. వచ్చే రోజులు మంచి రోజులని, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి అర్హులకు అందిస్తామన్నారు.ఈ సందర్భంగా సాయిల్ హెల్త్ కార్డులను రైతులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అంతకుముందు గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కింద 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ కు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు భూమి పూజ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వారు చెట్లు నాటారు. తదనంతరం గ్రామంలోని గర్భవతులకు సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాణి సుస్మిత, తహసీల్దార్ అనిల్ కుమార్ వెలుగు ఏరియా కోఆర్డినేటర్ గంగాధర మరియు టిడిపి మండల కన్వీనర్ హనుమంత రెడ్డి కాదలూరు మోహన్ రెడ్డి ఎంపిపి గ్రామ సర్పంచ్ హనుమంతరెడ్డి. మురడి ఎంపీటీసీ గంగాధర ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## రఘురామకృష్ణంరాజుపై రాజోలు సర్కిల్

# పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన జేఏసీ నాయకులు

**అక్షరవిజేత ,రాజోలు :**



భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫ్లెక్సీని చింపేసిన ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుపై రాజోలు సర్కిల్ పోలీస్ స్టేషన్లో రాజోలు మండల మాలల న్యాయ పోరాట సమితి జేఏసీ నాయకులు పిర్యాదు చేసారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు అంబేద్కర్ సామాజిక భవనంలో జేఏసీ మండలా ధ్యక్షులు మట్టా సురేష్ కుమార్ ఆద్వర్యంలో సోమవారం సమావేశమైన మాల న్యాయపోరాట సమితి సభ్యులు అంబేద్కర్ ఫ్లెక్సీ చింపిన రఘురామ కృష్ణంరాజుపై చర్యలు తీసుకోవాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. సమాజంలో కుల మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నాలు చేస్తున్న రఘు రామకృష్ణం రాజును వెంటనే ఎమ్మెల్యే పదవీనుండి బర్తరఫ్ చేయ్యాలని కోర్ కమిటీ సభ్యులు బత్తుల మురళీకృష్ణ, విప్పర్తి సాయిబాబు, బత్తుల జనార్ధనరావు, కొల్లాబత్తుల సతీష్ , చిలకపాటి శ్రీధర్ లు డిమాండ్ చేశారు. అనంతరం రఘురామకృష్ణం రాజుపై పిర్యాదు చేయ్యడానికి జేఏసీ నాయకులు రాజోలు పోలీస్ స్టేషన్ కు వెళ్లగా స్టేషన్ ఇంచార్జ్ అందుబాటులో లేకపోవడంతో రాజోలు సర్కిల్ పోలీస్ స్టేషన్ కు చేరుకుని రాజోలు సిఐ నరేష్ కుమార్ కు రఘురామకృష్ణంరాజుపై పిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయ్యాలని కోరారు. ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని జేఏసీ నాయకులకు హామీ ఇచ్చిన రాజోలు సీఐ కేసుకు సంబంధించిన రిసీప్ట్ జేఏసీ నాయకులకు అందచేశారు. తదుపరి రాజోలు తాసీల్ధార్ కార్యాలయంలో రఘురామ కృష్ణం రాజును ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయ్యాలని ప్రభుత్వానికి తెలియపర్చా ల్సిందిగా మెమోరాండాం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి లిఖితపూడి బుజ్జి, ఉపాధ్యక్షులు మందపాటి మధు, చింతా మదుకుమార్, జిల్లెళ్ళ వినోద్, మట్టా ఏడుకొండలు, రావి విజయ్, చింతా శ్రీను, బొడ్డపల్లి పుల్లయ్య, గోగి మోహన్, బుంగ శ్రీను, మెడబల శేఖర్, విప్పర్తి నఫా కుమార్, కలిగితి శ్రీమూర్తులు, యడ్ల రవి, బత్తుల లక్ష్మణ్, గోగి రవీంద్ర, బత్తుల రాజేష్, నల్లి నాగబాబు, నీతిపూడి సత్యనారాయణ,బత్తుల రాజశేఖర్, మట్టా నాగరాజు, మట్టా సుమన్, కాకర విశ్వనాథం, యడ్ల రజనీకాంత్, రాపాక శ్రీరాంమూర్తి, కత్తిమండ సురేష్, కత్తిమండ ఇమ్మని యేల్, ఇంజేటి రాంబాబు, మానుకొండ దయానంద్, మేడిది యేసురత్నం, పోతుల బుజ్జి, తాడి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదేవరపేట గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం





**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఎన్డీఏ ఎన్డీఏ కూటమి వందరోజుల పరిపాలనపై ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిగా కొణిదల పవన్ కళ్యాణ్ 100 రోజులు దిగ్విజయంగా ప్రభుత్వాన్ని నడపటమే కాకుండా ప్రజా సంక్షేమాలు ప్రజలకి అందించడం వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కూచిపూడి హనుమంతరావు , కూచిపూడి గణేష్, జన సేన అధ్యక్షులు చెవ్వూరి బంగారం , పేరూరు రమణ, కోడమంచిలీ జాన్ బాబు, హై స్కూల్ చైర్మన్ ఉప్పే బంగారం, బోచ్చు శ్రీను, కొండే వెంకట్రావ్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు పట్టణంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నియోజకవర్గం, మండలం, పంచాయతీలలో శానిటేషన్ వర్కర్స్ హెల్త్ క్యాంపులో పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి పారిశుద్ధ్య కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని. వారు ఆరోగ్యంగా ఉంటే సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రజలు పొందుతారని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ క్యాంపులను పారిశుద్ధ్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపులో కార్మికులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ,, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,





పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఎరుకల సంక్షేమ సంఘం సమస్యలు పరిష్కరించాలి

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన నాయకులు

## తూర్పుగోదావరి జిల్లా ఎరుకుల సంక్షేమ సంఘం నాయకులు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా ఎరుకల సంక్షేమ సంఘం అధ్యక్షతన. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ని రాజమహేంద్రవరం ఎరుకుల సంక్షేమ సంఘం నాయకులు దీర్ఘకాలంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని. సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి. సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి సంఘ నాయకులతో మాట్లాడుతూ. ఎరుకల కులానికి రావలసిన రుణాలు. పెన్షన్ల మంజూరు విషయంలో నా యొక్క సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఏకలవ్య విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.. బుర్రిలంక గ్రామ ప్రెసిడెంట్ పాఠం శెట్టి రాంజీ , బండి నాగమణి.(టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు. ఎమ్మెల్యేను కలవడానికి ఎరుకల జాతి అభివృద్ధిలోనూసహాయ సహకారాలు అందిస్తున్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మానుపాటి (తూర్పుగోదావరి జిల్లా ఎరుకల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్) ఎలుబుడి



వెంకటేశ్వరులు (బుర్రిలంక గ్రామ ఎరుకల సంఘం ప్రెసిడెంట్). వలపు ప్రసాద్ (జిల్లా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు) మానుపాటి వెంకటేశ్వర్లు (జిల్లా క్రమశిక్షణ కమిటీ మెంబర్) మరియు బుర్రిలంక గ్రామ ఎరుకల పెద్దలు మొదలగువారు పాల్గొనడం జరిగినది

# దుద్దుకూరు షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామంలో షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ దుద్దుకూరు వారి ఆధ్వర్యంలో తిరుమలలో లడ్డు అపవిత్రతపై హిందువుల మనోభావాలు కాపాడాలని దుద్దుకూరు గ్రామంలో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ముళ్ళపూడి సత్యనారాయణ, లింగోజి ప్రసాద్, ముల్లపూడి కృష్ణారావు, ముళ్ళపూడి పుల్లారావు కంటిపూడి అశోక్, కాకర వెంకటరావు మరియు కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు



## అగ్రవర్ణాలకేనా అధిక సీట్లు అత్యధికంగా ఉన్న బీసీల పరిస్థితి ఏంటి

### రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు మాట్లాడుతూ

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం ఇన్చార్జ్ పట్టణంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయం లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.దేశంలో,ఆంధ్రరాష్ట్రం లో బీసీ లకు తీరని అన్యాయం జరుగుతొందని బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూర్ నాగరాజు పేర్కొన్నారు. కుల ఘనన అనేది బీసీలకు లేదనీ,గతంలో 27% రిజర్వేషన్ బీఎస్పీ వ్యవస్థాపకులు కాంచిరాం పోరాటం వల్లే వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.కుల గణన పై ప్రభుత్వం ఎందుకు సర్వే చేయడం లేదని తెలిపారు 5%ఉన్న కమ్మ,6% ఉన్న రెడ్డి వర్గానికి చెందిన వారే రాజ్యం ఏలుతున్నారని మండిపడ్డారు.5.6%ఉన్న కమ్మ,రెడ్డి అగ్ర వర్ణాలకే పెద్ద పీట వేయడం ఏంటంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 52 శాతం ఉన్న బీసీల ఉన్నారని తెలిపారు అక్టోబర్ 9వ తేదీన విజయవాడలో ధర్నా చౌక్ వద్ద కుల జన గణన పై నిర్వహిస్తున్నమంట ర్యాలీను విజయవంతం చేయాలని ఆయన కోరారు.కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో కులగనన నిర్వహించి బీసీలకు జనాభాను బట్టి పార్లమెంట్ అసెంబ్లీలో సీట్లు రిజర్వ్ చేయాలని మరియు రాష్ట్రంలో బీసీ రక్షణా చట్టాన్ని వెంటనే తీసుకురావాలని కోరారు.



## ఇది మంచి ప్రభుత్వం

### కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం ఔరంగాబాద్ గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం -100 రోజుల ఎన్.డీ.ఏ పాలన -100 అభివృద్ధి సంక్షేమాలు కార్యక్రమం లో భాగంగా వందరోజుల పరిపాలనలో ఔరాంగబాద్ లో అభివృద్ధి సంక్షేమాలు వివరిస్తూ ఇంటింటికి వెళ్లి. పాలనపై ప్రజలకు వివరిస్తున్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు , టుమెన్ కమిటీ మెంబెర్స్ మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.





## మాజీ జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజుకు పలువురు పరామర్శ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య అన్నదేవరపేట తెలుగుదేశం నాయకులు

**అక్షర విజేత, దేవరపల్లి**

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తండ్రిముళ్ళపూడి వెంకటరత్నం శనివారం స్వర్గస్తులయ్యారు. సోమవారం తాళ్లపూడి మండలం అన్నదేవరపేట తెలుగుదేశం పార్టీ నాయకులు ముళ్ళపూడి బాపిరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి. వెంకటరత్నం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య , పైడిమెట్ట ఎత్తిపోతల పథకం స్కీమ్ ప్రెసిడెంట్ ముళ్ళపూడి శ్రీ రామచంద్ర మూర్తి , కూచిపూడి లక్ష్మణ్ రావు , కాకర్ల సత్యేంద్ర ప్రసాద్., కూచిపూడి గణేష్, అన్నదేవరపేట జనసేన అధ్యక్షులు చెవ్వూరి బంగారం ఇంజరపు అబ్బులు కూచిపూడి శివ , సువ్వాడ రమణ తదితరులు ఉన్నారు



# తిరుమల లడ్డు ప్రసాదం అపవిత్రం చేశారంటూ హిందువులు ఆందోళన

## ఆల్ ఇండియా విష్ణు సహస్రనామ కల్చరల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం





అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి శివాలయం వద్ద దేవరపల్లి మండలంలోని దేవాలయాల కమిటీలు మరియు ధార్మిక పెద్దలు భజన పారాయణం బృందాలు. ఆధ్వర్యంలో దేవరపల్లిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందువులు పాల్గొన్నారు. హిందువులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల లడ్డు మరియు ప్రసాదాల్లో కల్తీ నెయ్యి విషయంపై నిరసన మరియు నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ శివాలయానికి విచ్చేసిన కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కు తిరుమలలో కల్తీ నెయ్యిపై దేశవ్యాప్తంగా భక్తుల మనోభావాలు దెబ్బతిని ఆందోళన చెందుతున్నారు మరియు సిబిఐ విచారణ జరిపి హిందూ ధర్మం కాపాడాలని కోరుతూ మరియు హిందూ దేవాలయాల్లో ఆధ్యాత్మిక కలిగిన సభ్యులను బోర్డు సభ్యులుగా మరియు హిందూ దేవాలయాల్లో హిందువులను ఆలయ సిబ్బంది గా నియమించాలని కోరుతూ వినతి పత్రం అందించినారు. ఈ సందర్భంగా కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వానికి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు.. మరియు ఏ మతమైనా భక్తుల మనోభావాలు దెబ్బతిన్న కూడదు. అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సమర సత సేవ ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ ఉప్పలపాటి మాధవరావు, కన్వీనర్ వెలగా రామచంద్ర గురుజీ, సభ్యులు గెలం వెంకటేశ్వరరావు, ఉమాదేవి దంపతులు, సత్తి లలిత రెడ్డి, శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య జ్ఞాన మందిరం అధ్యక్షులు చల్లంచర్ల హరిబాబు, కార్యదర్శి తోట సత్యనారాయణ, పార్వతి దంపతులు, పారాయణ సభ్యులు మరియు

# రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంత రాయుడు

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

రాయదుర్గం పట్టణంలోని సోమవారం. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ విలేకరులు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంత రాయుడు సహాయ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని బ్రిటిష్ వారు తరిమికొట్టారు పోరాటం చేసి దేశానికి అంకితం ఇచ్చిన భగత్ సింగ్ రాజ్ గురు సుగుదేవ్ వారి ఆశయాల సాధన కోసం ఏర్పడినటువంటి అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో 27, 28, 29, 30, వ తేదీలలో నిర్వహిస్తున్నామంటూ. తెలిపారు.దేశ బడ్జెట్లో విద్యారంగానికి 10 శాతం రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని గత కొన్ని దశాబ్దాలుగా పోరాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిమ్మకు నేరెత్తినట్టు వివరిస్తున్నారని తక్షణమే కేంద్ర బడ్జెట్లో 10% రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలలో భాగంగా అనంతపురం జిల్లా సెంట్రల్ యూనివర్సిటీ కడప ఉక్కు పరిశ్రమ పెట్రోలియం యూనివర్సిటీలకు నిధులు కేటాయించాలని తెలిపారు.అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న నరేంద్ర మోడీ మాటలు ప్రభుత్వం. వదిలేసిందని ఉద్యోగ ఉపాధి కల్పన ఊసులేదని అందుకే అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ బిజెపి మతోన్మాద కాషాయకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేసి ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం కల్పించాలన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసి విద్యార్థులను పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించి పాత భవనాలకు నూతన భవనాలు నిర్మించి పెండింగ్లో ఉన్న మెస్ ఛార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలన్నారు.జిల్లాలో అర్ధాంతరంగా నిలిచిపోయిన గురుకుల కేజీబీవీ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధన నేతల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు



పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు విద్యార్థులు తరలిరావాలని కోరారు నిర్మాణ మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి దినకర్ నాయకులు రాజు అభి రఘు బసవరాజు దివ్య మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ఇనగంటిసాంబయ్య కుమారుడు ఇనగంటి సామియేలుపార్థు దేహానికి

## నివాళులర్పించిన జంపని వెంకటేశ్వరరావు

అక్షర విజేత గణపవరం

నాదెండ్ల మండలం గణపవరం గ్రామ అంబేద్కర్ కాలనీ లో ఉదయం ఏడు గంటల కు ఇనగంటి సాంబయ్య కుమారుడు ఇనగంటి సామియేలు మరణించారు ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు జంపని వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థు దేహానికి నివాళులర్పించారు







# ఎస్ ఆర్ కె కేఎస్ఆర్ కళాశాల విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కళాశాల చైర్మన్ కె.వసుంధర దేవి

అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం నల్లజర్ల ఎస్ ఆర్ కె కె ఎస్ ఆర్ కళాశాల విద్యార్థులకుదఐ. పి. ఎఫ్. బోర్డు ఎగ్జామ్ నందు అత్యధిక మార్కులుతో



పాటు కాలేజ్ ఫస్ట్ సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు 50%ఫీజు రాయితీ ఇస్తున్నట్లు కాలేజీ చైర్మన్ కంఠమని వసుంధరా దేవి తెలిపారు.నల్ల జెర్లలో స్థానిక ఎస్ ఆర్ కె %డ% కేఎస్ఆర్ సొసైటీ కళాశాల నందు మేనేజ్మెంట్ నిర్వహించిన పరీక్షల్లో కళాశాల టాపర్లకు మెమెంటో అందజేశారు. అదేవిధంగా 50%ఫీజు రాయితీ కల్పిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు.. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకుకళాశాల చైర్మన్ వసుంధర దేవి చేతుల మీదుగా మెమెంటోలు అంద చేసారు.ఈకార్యక్రమంలో కళాశాల సెక్రటరీ %డ% కరస్పాండెంట్ గన్నవ ని దొరయ్య, మేమేజ్మెంట్ సభ్యులు సుంకర సుబ్బారావు, కొటారు గాంధీ, కొడాలి ఆంజనేయ చౌదరి, కోరా కన్నయ్య, దుగ్గిన లీలా కృష్ణ,.క్రికెట్ లో రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన ఈ. సాయి జాన్సన్, జిల్లాస్థాయి 100 మిటర్స్ పరుగు పందెంలో సెలెక్ట్ అయిన సంజన లను అభినందించారు.

## ఎంపీ పురందేశ్వరికి అభినందనలు తెలిపిన మానవత రాష్ట్ర కన్వీనర్ .

### బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు

అక్షర విజేత, దేవరపల్లి

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ) ఇండియా రీజియన్ ప్రతినిధిగా కామన్వెల్త్ మహిళ పార్లమెంటరీ సిట్టింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేట్ అయిన సందర్భంగా అభినందనలు తెలియజేసినారు. దేవరపల్లి మండలానికి చెందిన ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు మరియు రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులు మరియు శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఈడుపుగంటి శివరాం ప్రసాద్, కొయ్యలమూడి సురేంద్రనాథ్ చటర్జీ తదితరులు అభినందనలు తెలియజేసి నారు.ద



# పద్నాలుగు కోట్ల రూపాయలు చీటీలు, స్కీం ల రూపంలో దోచుకున్న కుటుంబం

అక్షర విజేత పెందుర్తి:: పెందుర్తి నియోజకవర్గం లో ఓ కుటుంబం స్తానిక మహిళల నుండి చీటీలు , వరలక్ష్మి,దసరా,పప్పుల చీటీల రూపంలో సుమారు పద్నాలుగు కోట్ల రూపాయలు దోచుకున్న వైనం వెలుగు చూసింది,ఈ మేరకు బాధిత మహిళలు సోమవారం ఉదయం డాబా గార్డెన్స్ లో గల వైజాగ్ జర్నలిస్టు ఫోరమ్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో తమగోడు వెళ్లబోసుకున్నారు,వివరాల లోకి వెలితె పెందుర్తి గాందీ నగర్ పరిసర ప్రాంతాల మహిళ లకు అధిక వడ్డీలకు ఆశ చూపి సుమారు 540 మంది బాధితుల నుండి రియల్ ఎస్టేట్ వ్యాపారం మరియు సివిల్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్న సిల్లా ప్రసాదరావు ఆయన కుమార్తె కంచి మాధవి మరియు కుటుంబ సభ్యులు సుమారు పద్నాలుగు కోట్ల రూపాయలు చీటీలు, వరలక్ష్మి, దసరా,పప్పుల చీటీల రూపంలో దోచుకున్నారు,ఈ సందర్భంగా బాధిత మహిళలు మాట్లాడుతూ పెందుర్తి గాంధీనగర్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రసాదరావు కుటుంబ సభ్యుల మాయలో పడి లక్షలలో మోసపోయామని,మేమె కాకుండా మా బంధువుల నుండి స్నేహితుల నుండి కూడా కట్టించి వాల్లకు సమాధానం చెప్పలేక ఇంట్లో మా భర్తలకు ఏం సమాధానం చెప్పాలో తెలియక మనో వ్యధ కు గురవుతున్నామని కన్నీటి పర్యంతమయ్యారు,పోలీసులకు పిర్యాదు చేసామని బాధితులు తెలిపారు.



# 2023 ఖరీఫ్, రబీ ఇన్సూరెన్స్ ప్రకటించాలని కలెక్టర్ వినతి పత్రం అందజేసిన ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున

**అక్షర విజేత డి హిరేహళ్**

డి హీరేహళ్ మండలం గోడిసెలపల్లి లో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం. మల్లికార్జున మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడి సాయం రూ.20,000 ఇస్తామని తెలుగుదేశం కూటమి ఎన్నికలలో హామీ ఇచ్చింది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రైతులు, కౌలు రైతులు పెద్దఎత్తున మద్దతు ఇవ్వడంతో భారీ మెజార్టీతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు గారు అధికారంలోకి వచ్చారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసి, కష్టాల సుడిగుండంలో వున్న రైతాంగాన్ని ఆదుకోవాలని ఎపి. రైతుసంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.జిల్లాలో గత సంవత్సరం 2023 ఖరీఫ్, రబీ లో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. సకాలంలో వర్షాలు రాక అతివృష్టి అనావృష్టి వల్ల సాగుచేసిన వేరుశనగ, పప్పుశనగ, మిరప, పత్తి, ఆముదం, జొన్న, కొర్ర, మొక్కజొన్న, సజ్జ పొద్దుతిరుగుడు, మినుములు, పెసులు, అలసందలు, సోయాబీన్, ఉద్దులు, ఉలవలు, తెల్ల కుసుమ, పండ్ల తోటలు ఇతర అనేక పంటలు పూర్తిగా నష్టపోయాయి. మిరప పంటకు చివర్లో నీరు అందక తీవ్రంగా నష్టపోవడం జరిగింది. పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా కట్టాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో అన్నదాతలు ఉన్నారు.2023 ఖరీఫ్ లో 28 మండలాలను, రబీ లో 14 మండలాలను కరువు మండలాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి, కేంద్ర కరువు బృందాలు జిల్లాలో పర్యటించినా కరువు నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయింపు జరగలేదు. కావున రైతులను ఆదుకోవడానికి 2023 ఖరీప్, రబీ ఇన్సూరెన్స్ ప్రకటించి రైతుల ఎ ఖాతాలకు జమ చేసి రైతులను ఆదుకోవాలి.ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచిపోయింది వ్యవసాయానికి పెట్టుబడుల కొరకు బ్యాంకులు, ఇతర ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల చుట్టూ రైతులు, కౌలు రైతులు తిరగాల్సి వస్తున్నది ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ రూ. 20,000 పెట్టుబడి సాయం రైతులకు ఎంతోకొంత ఉపయోగపడుతుంది.



కనుక తక్షణమే పెట్టుబడి సాయం రూ.20000లు రైతుల ఖాతాలో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.కేంద్ర బిజెపి ప్రభుత్వ ఒత్తిడితో గత ప్రభుత్వం వ్యవసాయం మోటార్లకు మీటర్లు పెట్టేందుకు జీవో నెంబర్ 22 తెచ్చింది. మన జిల్లాలో మీటర్లు పెట్టేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలను రైతులు తిప్పి కొట్టారు. రైతులకు అండగా రైతు సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు నిలబడ్డాయి. తెలుగుదేశం పార్టీ కూడా రైతులకు మద్దతుగా నిలిచింది ప్రస్తుతం మంత్రిగా ఉన్న లోకేష్ బాబు మీటర్లను పగలగొట్టమని ఆనాడు పిలుపు ఇచ్చారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం మాదిరే అనుసరించిన మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని అమలు చేయడానికి సిద్ధమవుతున్నారు. రైతుల మెడకు ఉరితాడులాంటి జీవో నెంబర్ 22ను వెంటనే రద్దు చేయాలి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలి. కొంతమంది అధికారులు రైతులను భయపెట్టి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే విధానాన్ని తక్షణం నిలిపివేసి రైతుల ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం.

# నేటి నుంచి కనకదుర్గమ్మ వారి నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం గ్రామోత్సవాలు .

**అక్షర విజేత, గోకవరం.** స్థానిక దేవిచౌక్ శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారికి భక్తులు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సంకల్పించిన నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం గ్రామోత్సవాలు మంగళవారం నుంచి మూడు రోజులు పాటు మండలంలోని పలు గ్రామాలలో నిర్వహిస్తునట్లు, రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి స్వర్ణ ఖచిత కిరీటం, అమ్మవారి తాడు మంగళసూత్రం, నెత్తి మీద పెట్టుకొని గ్రామంలోని ప్రతి వీధిలో ప్రజలందరికీ దర్శనం కలిగించడానికి గ్రామోత్సవం చేపట్టామని అన్నారు, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్వర్ణ ఖచిత కిరీటాన్ని తీసుకొచ్చి ప్రజలకు దర్శనం కల్పిస్తామని అన్నారు. ఈనెల 24 తేదీన మంగళవారం ఉదయం 9 గంటల నుంచి దేవి చౌక్ శ్రీ కనకదుర్గ ఆలయ సన్నిధి నుంచి గ్రామోత్సవం ప్రారంభమవుతుందని, కావున భక్తులు, మహిళామూర్తులు, గ్రామస్తులు, అమ్మ వారి సేవకులు, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. గ్రామోత్సవాలు సందర్భంగా అమ్మవారి స్వర్ణ ఖచిత కిరీటం మీ ఇంటి ముందుకు వచ్చినపుడు మహిళలు హరతులతో స్వాగతం పలకాలని కోరారు. గ్రామోత్సవాలు అనంతరం వచ్చేనెల నాలుగో తేదీన శుక్రవారం 10.30 నిముషాలకు అంగరంగ వైభవంగా దేవిచౌక్ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం అలంకరించడం జరుగుతుందని తెలిపారు. గత ఏడాది కనకదుర్గమ్మ అమ్మవారికి స్వర్ణ ఖచిత కిరీటం చేయించాలని, సంకల్పించామని, ఈ ఏడాది దసరా ఉత్సవాలకు నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం అమ్మవారికి అలంకరించాలని అనుకున్నామని, అనుకున్నట్లే స్వర్ణ కిరీటం ఎంతో శోభాయానంగా తయారైందన్నారు . ఈ నవరత ఖచిత స్వర్ణ కిరీటానికి 21 లక్షల రూపాయలు ఖర్చుయిందని, భక్తులు 7 లక్షల రూపాయలు విరాళాలు ఇవ్వగా, తాను 14 లక్షల రూపాయలు విరాళం ఇచ్చి, అత్యంత వైభవంగా తయారు చేయించడం జరిగిందన్నారు. ఇంకా బంగారం మిగితే పదికాసులు బంగారంతో అమ్మవారికి తాడు, మంగళసూత్రం చేయించడం జరుగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన





సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ తదితరులు పాల్గొన్నారు

### లడ్డూ అపచారంపై సిబిఐ దర్యాప్తు కావాలి.:లోక్ సత్తాపార్టీ

# రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి,




**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందంటూ జరుగుతున్న ఆందోళనలో వాస్తవాలు బయటకి రావాలంటే ముఖ్యమంత్రి వేసిన సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్)దర్యాప్తు సరిపోదని,కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ )కి ఈ కసును అప్పగించాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి డిమాండ్ చేశారు. సోమవారం విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ టీటీడీలో అసలు తప్పులు జరగలేదని పైగా మెజార్టీ టీటీడీ సభ్యులు బీజేపీ వారేనని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి లేఖ రాశారని,జగన్మోహన్ ండ్డి రాసిన లేఖకి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏమి సమాధానం చెపుతారోనని దేశం యావత్తు ఎదురు చూస్తోందని భీశెట్టి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా హిందువులు ఆరాధించే పరమ పవిత్రమైన తిరుమల దేవస్థానంలో తయారయ్యే శ్రీవారి లడ్డూపై జరుగుతున్న ఘోరమైన ప్రచార రాద్ధాంతం పై కేంద్ర ప్రభుత్వం త్వరగా తగిన చర్యలు తీసుకోవాలని, జరగని తప్పు పై రాద్దాంతం చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రిచెబుతుంటే, కల్తీ నెయ్యితో ప్రసాదం చేసారని స్వామివారి ఆలయంలో అపచారం చేసారని తమవద్ద అదారాలున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రచారం వలన భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని,ఆరోపణలు, ప్రత్యారోపణలతో స్వామివారి భక్తులు మదన పడుతున్నారని వెంటనే కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు, ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఇప్పలవలస గోపాలరావు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ లేఅవుట్‌లో... ఈ-లాటరీ ద్వారా ఇళ్ల స్థలాల కేటాయింపు




**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:**

డెంకాడ మండలం రఘుమండ వద్ద విఎంఆర్‌డిఏ అభివృద్ధి చేసిన ఎన్‌టిఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ లేఔట్‌లో మిగిలిన 44 ఎంఐజి ఇళ్ల స్థలాలకోసం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఈ– లాటరీ ప్రక్రియను నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డిఆర్ఓ ఎస్‌డి అనిత సమక్షంలో కంప్యూటర్ ద్వారా లాటరీ నిర్వహించి స్థలాలను కేటాయించారు. లాటరీ విజేతలకు ప్లాటు కేటాయింపు పత్రాలను అందజేసి, జెసి వారిని అభినందించారు.ఈ సందర్భంగా విఎంఆర్‌డిఏ ప్లానింగ్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ, మధ్యతరగతి ప్రజల సౌకర్యం కోసం విజయనగరం జిల్లాలో రఘుమండ, జియ్యన్నవలస, చీపురుపల్లిలో ఎన్టిఆర్ స్మార్ట్ టౌన్ షిప్ లేఅవుట్లను విశాఖపట్నం మహాప్రాంత అభివృద్ది సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడం జరిగిందని చెప్పారు. రఘుమండ లేఅవుట్‌లో ఇప్పటికే 177 ప్లాట్లను కేటాయించగా, మిగిలిన 44 స్థలాల కోసం ఈ రోజు లాటరీ ప్రక్రియను నిర్వహించి ప్లాట్లను కేటాయించినట్లు తెలిపారు. ఇంకా ఈ లేఅవుట్‌లో ప్రభుత్వ పెన్షనర్లకోసం కేటాయించిన 4 స్థలాలు మాత్రం మిగిలిఉన్నాయని చెప్పారు. వీటి కోసం నెల్లిమర్ల నియోజకవర్గంలోని పెన్షనర్లు ఎవరైనా ధరఖాస్తు చేసుకుంటే, ప్లాట్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ప్లాటు కేటాయింపబడ్డ నెల రోజులలోపు విఎంఆర్‌డిఏకు ఒప్పందం సమర్పించాలని, ఒప్పందం జరిగిన నెలలోపు ప్లాటు ధరలో 30 శాతం, ఆరు నెలలలోపు 30 శాతం, ఏడాదిలోపు మిగిలిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల కోటా క్రింద కేటాయించిన వారికి 20 శాతం రాయితీని ఆఖరి రెండు విడతల్లో ఒక సారికి 10శాతం చొప్పున అందిస్తామని వెంకటేశ్వర్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్‌డిఏ ప్లానింగ్ అధికారులు శ్రీనివాసమూర్తి, గోపినాథ్, సహాయ ప్లానింగ్ అధికారులు మౌనిక, నాయుడు, జెపిఓ జానకి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాల్లో ఇళ్లు దెబ్బతిన్న వారికి 25న ఖాతాలోకి పరిహారం జమ:

## జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు

**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:**
జిల్లాలో భారీవర్షాలకు ఇళ్లు దెబ్బతిని ప్రభుత్వం నుంచి పరిహారం పొందేందుకు అర్హులైన వారి జాబితాలను సోమ, మంగళవారాల్లో ఆయా గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించి దీనిపై ఎవరికైనా అభ్యంతరాలుంటే వాటిని స్వీకరించి నివేదించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తహశీల్దార్లను ఆదేశించారు. జిల్లాలోని 20 మండలాల పరిధిలో 66 ఇళ్లు దెబ్బతిన్నాయని, వాటికి పరిహారం అందించాలని తహశీల్దార్ల నుంచి నివేదికలు అందాయని, ఆయా మండలాల్లో ఇళ్ల పరిహారానికి అర్హులైన వారి జాబితాలు ప్రదర్శించాలని కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నుంచి మండల తహశీల్దార్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల పరిహారాన్ని సెప్టెంబరు 25న ఇళ్లు కోల్పోయిన వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పంటనష్టం వివరాలకు సంబంధించి కూడా రైతుల నుంచి ఏవైనా అభ్యంతరాలుంటే స్వీకరించాలన్నారు. పరిహారం అందించడంలో ఏ ఒక్క రైతును విస్మరించారనే మాట రాకూడదని స్పష్టంచేశారు.జిల్లాలో గత రెండు రోజులుగా భారీవర్షాలు కురుస్తున్నాయని, వచ్చే రెండు వారాలపాటు జిల్లాలో భారీవర్షాలు కురిసే అవకాశం వుందని, అన్ని మండలాల తహశీల్దార్లు, నోడల్ అధికారులు అప్రమత్తంగా వుంటూ ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా ˘ర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా చెరువులు, వాగులు, గెడ్డల్లో నీటి ప్రవాహం అధికంగా వున్నందువల్ల ప్రమాదాలకు ఆస్కారం వుంటుందని, వాటి సమీపంలోకి వెళ్లకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.అర్హులైన వారికి ప్రభుత్వం కొత్త ఫించన్లు మంజూరు చేసిన వెంటనే అందించే ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ చెప్పారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో పలువురు ఫించన్ల మంజూరుకోసం వినతులు అందించగా దీనిపై కలెక్టర్ స్పందిస్తూ యీ విషయం చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న స్వర్ణాంధ్ర-2047 దార్శనిక పత్రం కోసం జిల్లాలోని వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ జిల్లా అధికారులకు ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో ప్రజల అభిప్రాయాలను సేకరించి వాటిని ప్రభుత్వానికి పంపించాల్సి వుంటుందన్నారు. సెప్టెంబరు నెలాఖరులోగా మండల స్థాయిలో దార్శనిక పత్రాల రూపొందించే కార్యక్రమం పూర్తవుతుందని, అక్టోబరు 15 నాటికి జిల్లా స్థాయి స్వర్ణాంధ్ర దార్శనిక పత్రాన్ని రూపొందించి విడుదల చేస్తామన్నారు. ఈలోగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరించే కార్యక్రమం పూర్తిచేయాలని సూచించారు.

పొలం పిలుస్తోంది పోస్టర్ల ఆవిష్కరణ: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పొలం పిలుస్తోంది పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు మాట్లాడుతూ ప్రతి మంగళ, బుధవారాల్లో రెండు రోజులపాటు వ్యవసాయ సిబ్బంది రోజుకు రెండు గ్రామాల్లో పర్యటించి అధునాతన సాగు పద్ధతులపై రైతులకు యీ కార్యక్రమం ద్వారా వివరిస్తారని






పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత, ఉద్యానశాఖ డి.డి. జమదగ్ని, ఏపిఎంఐపి పి.డి. లక్ష్మీనారాయణ, మార్కెటింగ్ ఏ.డి. బి.రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 294 వినతులు:కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కర వేదికకు సోమవారం 294 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కారం కోసం సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశాలిచ్చారు. మండల స్థాయిలో పరిష్కారం కావాల్సిన పలు వినతులపై జిల్లా కలెక్టర్ నేరుగా ఆయా మండలాల తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి ఆయా వినతులు పరిష్కరించాలని ఆదేశించారు. అత్యధికంగా రెవిన్యూ శాఖకు 227, డి.ఆర్.డి.ఏ.కు 24, పంచాయతీరాజ్ శాఖకు 10, గృహనిర్మాణ సంస్థకు 9, ఇ.పి.డి.సి.ఎల్., విద్యాశాఖలకు 7 చొప్పున, వైద్య ఆరోగ్య శాఖకు 6, గ్రామవార్డు సచివాలయాలు, ఆసుపత్రుల సమన్వయాధికారికి 2 చొప్పున వినతులు అందాయి.సంతకవిటి మండలం సిరిపురం గ్రామానికి చెందిన పలువురు రైతులు తమకు మడ్డువలస కాల్వ ద్వారా సాగునీరు సక్రమంగా అందడం లేదని పేర్కొంటూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.వివిధ ప్రభుత్వ శాఖలకు అందిన వినతుల పరిష్కారంపై జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్ జిల్లా అధికారులతో సమీక్షించారు. ఇన్‌వాలిడ్ గా పరిష్కరించిన వినతులకు సంబంధించి ఆయా ప్రభుత్వ శాఖలు వాటిని సరిచేసి సరైన పరిష్కారం చూపుతూ నివేదికలు అందించాలని ఆదేశించారు.

# రహదారి భద్రతకుచర్యలు : 28,204 హెల్మెట్ కేసులు

**అక్షర విజేత:విజయనగరం ప్రతినిధి:**
జిల్లాలో రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పించి, భద్రత చర్యలు చేపట్టాలని, ప్రజలకు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.జిల్లాలో రహదారి ప్రమాదాలను నియంత్రణలో భాగంగా భద్రత చర్యలను చేపట్టాలని,వాహనదారులకు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించ లన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా చూడాలని, హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలను ద్విచక్ర వాహనదారులకు వివరించాలన్నారు. ప్రతీ రోజూ విజిబుల్ పోలీ సింగును నిర్వహించి,వాహన తనిఖీలు చేపట్టి,ప్రజ లకు,వాహనదారులకు రహదారి భద్రత,మోటారు వాహన చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాలను నియంత్రించేందుకు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని,డ్రంకన్ డ్రైవ్ చేసిన వారిపై కఠినంగా వ్యవహరించి,కేసులు నమోదు చేయాలన్నారు.అంతేకాకుండా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై దాడులు చేపట్టి, ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై ఓపెన్ డ్రింకింగు కేసులు నమోదు చేయా లన్నారు.ప్రజలకు రహదారి ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తున్నే,మరో వైపు ఎం.వి.నిబంధలు ఉల్లంఘిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రమాదాల నియంత్రణలో భాగంగా ఇప్పటికే ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో గుర్తించిన బ్లాక్స్పాట్స్ వద్ద రహదారి ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్స్ కు ఇరువైపుల కాషనరీ బోర్డులను ఏర్పాటు చేయడం, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్టాపర్లు, డ్రమ్ములు ఏర్పాటు చేసి,రాత్రి సమయాల్లో



వాహనదారులకు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లు అతికించాలని ఆదేశించారు.బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలుపై ఇతర ల్కైన్ డిపార్టుమెంట్స్ సహకారంతో నివేదిక తయారు చేసి తనకు సమర్పించాలని సూచించారు.రహదారి ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన ఎన్ఫోర్సుమెంటు వర్కులో భాగంగా ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులపై 28,204 కేసులు, సీటు బెల్టు ధరించకుండా వాహనాలను నడిపిన వారిపై 100 కేసులు,సెల్ ఫోను వినియోగిస్తూ వాహనాలను నడిపే వారిపై 312 కేసులు,మైనర్లు వాహనాలను నడిపిన కారణంగా వాహన యజమానులపై1325 కేసులు, డ్రంకన్ డ్రైవ్ చేసి పట్టుబడిన వారిపై 3086 కేసులు,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 5558 కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# ఎమ్మెల్యే షాజహాన్ భాషను మర్యాదపూర్వకంగా కలిసిన సమత సైనిక్ దళ్ బృందం

**రామసముద్రం.సెప్టెంబర్ 23 అక్షర విజేత.** రామసముద్రం సమతా సైనిక దళ్ బృందం మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే షాజహాన్ భాషను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే షాజహాన్ భాషకు వినతి పత్రం అందజేసి అంబేద్కర్ పవన్ మంజూరు చేయాలని అడగగా ఎమ్మెల్యే షాజహాన్ భాష సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ అధ్యక్షుడు జయరాజు,జనరల్ సెక్రెటరీ రామంజులు,వైస్ ప్రెసిడెంట్ బాలాజీ,ట్రెజరర్ శివశంకర, జాయింట్ సెక్రెటరీ, నాగరాజు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వివిధ బ్యాంకుల సిబ్బంది స్వచ్ఛ భారత్




**అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి:** స్వచ్ఛ భారత్ కేంద్ర ప్రభుత్వ మరియు యూనియన్ బ్యాంకు కేంద్ర కార్యాలయం సూచన మేరకు, బ్యాంకు విజయనగరం రీజినల్ కార్యాలయం ఆధ్వర్యంలో నగరంలో వివిధ శాఖలలో పనిచేస్తున్న బ్యాంకు అధికారులు మరియు సిబ్బంది స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టి, నగరం నడిబొడ్డున ఉన్న "పెద్ద చెరువు" చుట్టుప్రక్కల ఉన్న చెత్తని ఊడ్చి పిచ్చి మొక్కలని పెరికి మరియు చెరువు చుట్టుప్రక్కల అనేక ప్లాస్టిక్ వ్యర్ధాలని తొలగించి, చెరువు పరిసరాలని శుభ్రపరిచారు. ఈ కార్యక్రంలో భాగంగా మొదట మయూరీ జంక్షన్ నుండి రైల్వే స్టేషన్ మీదుగా సీఎంఆర్ షాపింగ్ మాల్ వరకూ బ్యాంకు అధికారులు మరియు సిబ్బంది వాకథన్‌ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు రిజీనల్ మేనేజర్ నరేష్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ హరిప్రసాద్, శ్రీనివాసు, సీనియర్ మేనేజర్ మల్లేశ్వరరావు మరియు యూనియన్ నాయకులు నాగరాజు, మురళీ శ్రీనివాస్, శ్రావణ్, వివిధ శాఖల మేనేజర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే లోకం నాగమాధవితో అవనాపు దంపతులు భేటీ



**అక్షర విజేత:విజయనగరం ప్రతినిధి:**
జనసేన పార్టీలో చేరనున్న నేపథ్యంలో అవనాపు విక్రమ్, డాక్టర్ అవనాపు భావన దంపతులు సోమవారం నెల్లిమర్ల ఎమ్మెల్యే, జనసేన నాయకులు లోకం నాగమాధవి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 26వ తేదీన జనసేన పార్టీలో చేరుతున్న విషయాన్ని అవనాపు విక్రమ్, భావన దంపతులు ఎమ్మెల్యే నాగమాధవికి తెలియజేశారు. అవనాపు విక్రమ్, భావన దంపతులు జనసేన పార్టీలో చేరడం పట్ల నాగమాధవి హర్షం వ్యక్తం చేశారు. విద్యాధికుల్కెన విక్రమ్, భావనలు జనసేన పార్టీలో చేరడం వలన పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగమాధవి అన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో అవనాపు విక్రమ్‌తో పాటు సంపత్ ఈశ్వర రాజు,ఎర్నింటి నరసింగరావు,మద్దిల అప్పలనాయుడు,షేక్ మారేష్,అవనాపు విజయ భాస్కర్, మద్దిల దుర్గారావు,వంక అప్పలరాజు,సిరిసెట్టి పైడిరాజు,మద్దిల నారాయణరావు, ముని లక్ష్మణరావు,వంక నూకరాజు,ముని ప్రవీణ్, ఖాదర్,మద్దిల మోహన్,విస్సు, మహేష్ మరియు జరజాపుపేట గ్రామ జనసేన నాయకులు నల్లి శేఖర్,ఎం.ఎం.నాయుడు,మద్దిల అప్పన్న, తుమ్ము వెంకటరమణ, అవనాపు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతకుచర్యలు : 28,204 హెల్మెట్ కేసులు



**అక్షర విజేత:విజయనగరం ప్రతినిధి:**
జిల్లాలో రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పించి, భద్రత చర్యలు చేపట్టాలని, ప్రజలకు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.జిల్లాలో రహదారి ప్రమాదాలను నియంత్రణలో భాగంగా భద్రత చర్యలను చేపట్టాలని,వాహనదారులకు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించాలన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా చూడాలని, హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలను ద్విచక్ర వాహనదారులకు వివరించాలన్నారు. ప్రతీ రోజూ విజిబుల్ పోలీసింగును నిర్వహించి,వాహన తనిఖీలు చేపట్టి,ప్రజలకు,వాహనదారులకు రహదారి భద్రత,మోటారు వాహన చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాలను నియంత్రించేందుకు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని,డ్రంకన్ డ్రైవ్ చేసిన వారిపై కఠినంగా వ్యవహరించి,కేసులు నమోదు చేయాలన్నారు.అంతేకాకుండా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై దాడులు చేపట్టి, ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై ఓపెన్ డ్రింకింగు కేసులు నమోదు చేయా లన్నారు.ప్రజలకు రహదారి ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తున్నే,మరో వైపు ఎం.వి.నిబంధలు ఉల్లంఘిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రమాదాల నియంత్రణలో భాగంగా ఇప్పటికే ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో గుర్తించిన బ్లాక్స్పాట్స్ వద్ద రహదారి ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్స్ కు ఇరువైపుల కాషనరీ బోర్డులను ఏర్పాటు చేయడం, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్టాపర్లు, డ్రమ్ములు ఏర్పాటు చేసి,రాత్రి సమయాల్లో వాహనదారులకు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లు అతికించాలని ఆదేశించారు.బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలుపై ఇతర ల్కైన్ డిపార్టుమెంట్స్ సహకారంతో నివేదిక తయారు చేసి తనకు సమర్పించాలని సూచించారు.రహదారి ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన ఎన్ఫోర్సుమెంటు వర్కులో భాగంగా ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులపై 28,204 కేసులు, సీటు బెల్టు ధరించకుండా వాహనాలను నడిపిన వారిపై 100 కేసులు,సెల్ ఫోను వినియోగిస్తూ వాహనాలను నడిపే వారిపై 312 కేసులు,మైనర్లు వాహనాలను నడిపిన కారణంగా వాహన యజమానులపై1325 కేసులు, డ్రంకన్ డ్రైవ్ చేసి పట్టుబడిన వారిపై 3086 కేసులు,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 5558 కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# బాధితుల సమస్యలను చట్ట పరిధిలో తక్షణమే పరిష్కరించాలి

## :ల్లా ఎస్పీ వకుల్ జిందల్

**అక్షర విజేత:విజయనగరం ప్రతినిది:**
జిల్లా పోలీసు కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం నాడు నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను విని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్యక్రమంలో భాగంగా 81 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 23, కుటుంబ కలహాలకు సంబంధించి 7 ఫిర్యాదులు, మోసాలకు పాల్పడినట్లుగా 17 ఫిర్యాదులు, ఇతర విషయాలకు సంబంధించినవి 34 ఫిర్యాదులు ఉన్నాయి. స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని,



ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ఎస్బీ సిఐ ఎ.లీలారావు,డిసిఆర్బి ఎస్ఐ ఆర్. వాసుదేవ్, మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ మరియు సర్పంచ్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్

**అక్షర విజేత. నంద్యాల :**
నంద్యాల స్థానిక చాపిరేవుల గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ మరియు సర్పంచ్ కార్యాలయాన్నిముఖ్యఅతిథిగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ చాపిరేవుల గ్రామ ప్రజలు అందరూ కలిసికట్టుగా ఉండి చాపిరేవుల గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని కోరారు అనంతరం ఇక్కడ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం చాలా మంచి పరిణామం అని తాగునీటిని అందరికీ అందించడం మంచి ఉద్దేశమని అన్నారు అలాగే ఇక్కడ సర్పంచ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రజలకు ఏ సమస్య వచ్చినా కార్యాలయానికి వచ్చి వారి సమస్యను తెలపడానికి సులువుగా ఉంటుందని ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినందుకు చాపిరేవుల టిడిపి నాయకులను ప్రజలను అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ డిఎన్ రాజు బిజ్జలబాలస్వామి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి భూపాల్ రెడ్డి రామకృష్ణారెడ్డి పులిమద్ది సుబ్బరాయుడు మారెళ్ళ సంజీవ మంటి రాజశేఖర్ గంటల నాగరాజుఅప్పుపోగుల మల్లయ్య తదితరులు పాలపులిమద్ది









# విజయవంతమైన రక్తదాన శిబిరం

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథక దినోత్సవ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగము, రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రిన్సిపల్ డా. ఆర్ రఘురామ మూర్తి మాట్లాడుతూ గతంలో కూడా రక్తదాన శిబిర కార్యక్రమాన్ని నిర్వహించామని యువత రక్తం ఇవ్వడానికి ముందు రావడం చాలా అభినం దనీయమని ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రాణాన్ని నిలబెట్టగల ుగుతునా రని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడు తూ యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండి నడిపించాలని పేర్కొన్నారు



.రక్తదాన శిబిరంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు తో పాటుపడ ాలని ఇతర అధ్యాపకులు 41 విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలోఎన్ సి సి సి టి ఓ, కిరణ్ జక్కల,ఎన్ ఎస్ఎస్ పిఓలు డి.నారాయణ, దొడ్డ నాగప్ప, కోదండ రాములు అధ్యాపక అధ్యాపకే తరులందరూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై రూపొందించిన కరపత్రాలు ఇంటింటికి పంపిణీ.

### సోమలాపురం ఎంపీటీసీ మొండి మల్లికార్జున

**అక్షర విజేత డి హిరేహళ్**
అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా మండలంలోని సోమలాపురం గ్రామం నందు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మొండి మల్లికార్జున ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలు చేసిన పథకాలు గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోమలాపురం ఎంపీటీసీ మొండి మల్లికార్జున సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## కూటమి ప్రభుత్వము వంద రోజుల్లో అమలు చేసిన పథకాలకు కరపత్రాలు పంపిణీ...

## శాసన సభ్యురాలు దివ్య.

**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా, కోటనందూరు మండలంలో ఎన్డీఏ ప్రభుత్వం 100 రోజుల పాలన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో తుని ఎమ్మెల్యే యనమల దివ్య పాల్గొన్నారు. ఇండుగపల్లి,ఎస్ఆర్ పేట, అప్పలరాజుపేట, గ్రామాలలో మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో సోమవారం పాల్గొన్నారు. ఎమ్మెల్యే దివ్య కు బ్రహ్మరథం పట్టి హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. కూటమీ ప్రభుత్వం 100 రోజుల లో అమలు చేసిన పథకాలు కు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఇండుగపల్లి గ్రామంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గ్రామ ప్రజల కోరిక మేరకు రామరాజు ఆయకట్టు ను అభివృద్ధి పరుస్తామని, స్మశాన వాటిక ను అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఇండుగపల్లి మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు దివంగత గాది వెంకట్రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్ఆర్ పేట, అప్పలరాజుపేట గ్రామాలలో జరిగిన ప్రజా వేదికలో యనమల దివ్య మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలుచేస్తుందని, ప్రజా రంజక పథకాలు ప్రజల ముంగిటకు తీసుకు వస్తుందని అన్నారు. దీపావళి కానుకగా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచిత





పథకాన్ని అమలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతమనీడి అబ్బాయి,మోటుకూరి వెంకటేష్, పరవాడ తాతబాబు, దంతులూరి చిరంజీవి రాజు, అంకంరెడ్డి రమేష్, ప్రముఖ వ్యాపారవేత్త వెలగా వెంకటకృష్ణారావు, పోతల సూరిబాబు, గాది రాము, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోడపాటి సత్యనారాయణ, వాసం నాగేశ్వరరావు, మహిళా నాయకురాలు గంటా అమ్మాజీ, ముక్కుడుపల్లి లోవరత్నం, జనసేన నాయకులు అంకారెడ్డి రాజశేషు, పెనుముచ్చు నాగూర్, నక్కా రామకృష్ణ, అన్నంరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
అనంతపురం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీశ్ ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో 138 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అర్జీలను పరిష్కారానికి సంబంధిత అధికారులకు పంపించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.



# వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్ట్ భర్తీ చేయలేదు: ఎమ్మెల్యే

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి** అనంతపురంలోని సాయినగర్ లో సోమవారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ టీడీపీ వందరోజుల పాలనపై ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ పాలనలో కనీసం ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని, అధికారంలోకి వచ్చిన వెంటనే 16వేల పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేశామని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా దర్బార్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి సోమవారం ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్నామన్నారు. సమస్యలను విని సత్వరమే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



# ఏడుగురు నేరస్థులకు జీవితకాల శిక్ష విధించిన జిల్లా కోర్టు

## అప్సర విజేత రాయదుర్గం ప్రతినిధి

**అక్షర విజేత** అనంతపురం మండలంలోని కందుకూరు గ్రామానికి చెందిన శివారెడ్డి హత్య కేసులో ఏడుగురికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ఈ కేసులో ముగ్గురిని తేల్చారు. 2018లో పొలంలో ఉండగా శివారెడ్డి హత్యకు గురయ్యారు. నేరం రుజువు కావడంతో బాలకృష్ణ, రమేశ్, అశోక్, భాస్కర్, విజయ్ కుమార్, సూర్యనారాయణ, మహీంద్రలకు కోర్టు శిక్ష విధించింది.




# సాంస్కృతిక కార్యక్రమాలు

**అక్షరవిజేత, శ్రీశైలం :**
శ్రీశైల దేవస్థానం నిర్వహించిన ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన వేదిక పై సోమవారం కీర్తి ఆర్ట్స్ అకాడమీ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో మహాగణపతిం, శివతాండవం, కాలభైరవాష్టకం, సమఃశివాయతే, ఓం నమ:శివాయ, శివలీలలు, ఈశ్వరా పరమేశ్వరా, నమ:శివాయతే తదితర గీతాలకు, అష్టకాలకు ప్రశాంతి, హర్షిక, సుచిత, స్వాతి, కీర్తి, అక్షయ తదితరులు పాల్గొన్నారు.



# దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ అందిస్తాం: ఎమ్మెల్యే

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
కుందుర్పి మండలంలోని మాలయనూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్య అతిథిగా హాజరై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పాంప్లేట్లను విడుదల చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మహిళలకు దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండరత్ కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు.



# పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతుల సద్వినియోగం చేసుకోండి

**రామసముద్రం.సెప్టెంబర్ 23 అక్షర విజేత .**
ప్రతి మంగళవారం బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి మోహన్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పశు వైద్య శాఖ,ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు ఒక్కొక్క రోజు రెండు రైతు సేవ కేంద్రాలలో పొలాలను సంరక్షించి సాగు ఖర్చు తగ్గించి అధిక దిగుబడులు సాధించుటకు అవసరమైన సాంకేతిక ఆధునిక సలహాలు సూచనలు ఇస్తారని తదుపరి సమావేశం నిర్వహించి రైతులకు ఉన్న సందేహాలు తొలగుతాయని తెలిపారు. అవకాశం రైతుల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు దుర్మరణం

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
అనంతపురం నగరం నేషనల్ పార్కు సోమవారం టమాటా లోడ్ తో వెళు న్న ఐచర్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు గుత్తి మండలం అబ్బే దొడ్డి గ్రామానికి చెందిన దంపతులు హనుమంత రెడ్డి, రంగమ్మగా పోలీసులు గుర్తించారు. వారు అనంతపురంలో ఉంటున్న తమ కుమార్తెలను చూసి తిరిగి వస్తుండగా ఈ ఘటన ప్రమాదం జరిగింది. భార్యాభర్తల మృతి స్థానికంగా విషాదం నింపింది.ద



# ప్రజా సంక్షేమమే ఎన్డీఏ కూటమి లక్ష్యం

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో

## ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో సోమవారం. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు పురస్కరించుకుని. గ్రామంలో సభలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం ఎన్ డి ఏ కూటమి లక్ష్యం అన్నారు. ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని ఇది మంచి ప్రభుత్వం అని రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు. కార్యకర్తలు. ప్రజలు పాల్గొన్నారు.ద



# పొలం పిలుస్తుంది కార్యక్రమము పోస్టర్స్ లాంచ్......

## శాసన సభ్యురాలు దివ్య

**అక్షర విజేత కోటనందూరు.**
కాకినాడ జిల్లా కోటనందూరు మండలం లో నేడు( మంగళవారం) నుండి పొలము పిలుస్తుంది కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా మొదల పెట్టడం జరుగును. అయితే మొదటిగా తుని డివిజన్ నుండి సురపు రాజుపేట గ్రామంలో గౌరవ శాసన సభ్యురాలు దివ్య చేతుల మీదుగా పొలం పిలుస్తుంది పాస్టర్స్ ను సోమవారం లాంచ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు , వ్యవసాయ శాఖ ఏడిఏ సుంకర బుల్లిబాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి కె. చంద్రశేఖర్, ఏ ఈ ఓ శివకుమారి, విహెచ్ఎ ఎల్ శ్రీను పాల్గొన్నారు.

